డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 12 : కాలనీలు, బస్తీల్లో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబు రావు అన్నారు. మంగళవారం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని పవర్‌నగర్, చిత్తారమ్మనగర్, ఖైత్లాపూర్ గ్రామాల్లో 300 ఎంఎం డయా పైప్‌లైన్ పనులు, ఆంజనేయనగర్‌లో 450 ఎంఎం డయా సామర్థ్యం కలిగిన పైప్‌లైన్ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలాజీనగర్ డివిజన్ పరిధిలో పురాతన కాలంనాటి డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరిస్తూ... భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సలోమి, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, భాస్కర్‌రావు, శ్రీనివాస్, సురేశ్ పాల్గొన్నారు.

ఎగ్జామ్‌కిట్స్ అందజేత

జగద్గిరిగుట్ట, మార్చి 12 : జగద్గిరిగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెల్పింగ్‌హార్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పలువురు పదోతరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ అందించారు. ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు బాగా రాయాలని ఉపాధ్యాయులు సూచించారు. వినయ్, రవీందర్ పాల్గొన్నారు.

ఎస్‌టీపీ పనులను వేగవంతం చేయాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 12 : కూకట్‌పల్లిలో చేపట్టిన మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్‌టీపీ) పనులను వేగవంతం చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి డివిజన్‌లోని ఖాజాకుంట వద్ద నిర్మిస్తున్న ఎస్‌టీపీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలోని చెరువులకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కూకట్‌పల్లి పరిధిలోని ప్రధాన చెరువుల వద్ద సీవరేజ్ ప్లాంటు (ఎస్‌టీపీ) పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఎస్‌టీపీ పనులు పూర్తైతే చెరువులో స్వచ్ఛమైన నీరు చేరుతుందని.. తద్వారా చెరువు పరిసరాలన్నీ ఆహ్లాదకరంగా ఉంటాయన్నారు. చెరువు పరిసరాల్లో దుర్గంధం మాయమవుతుందని.. దోమలు, ఈగల వృద్ధిని అరికట్ట వచ్చన్నారు. చెరువులన్నింటిలో ఎస్‌టీపీలను ఏర్పాటు చేయడం, చెరువు పరిసరాలను ఆహ్లాదకరంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పనుల్లో జాప్యం జరుగుతుందని, అధికారులు స్పందించి త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు సంతోశ్ పాల్గొన్నారు.



కూకట్‌పల్లి ఖాజాకుంట చెరువు వద్ద ఎస్‌టీపీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, తదితరులు

నాలా విస్తరణ పనులు పూర్తిచేయాలి

అల్లాపూర్,మార్చి 12 : వర్షాకాలం ప్రారంభం అయ్యేలోగా నాలా విస్తరణ పనులు పూర్తిచేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహాబేగం, మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్, వివిధ శాఖల అధికారులతో కలిసి రాజీవ్‌గాంధీనగర్, రామారావునగర్, స్నేహపురికాలనీ, కబీర్‌నగర్‌లో జరుగుతున్న నాలా విస్తరణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నాలా విస్తరణ పనుల్లో జాప్యం చేయకుండా త్వరితగతిన పూర్తిచేయాలని ఎమ్మెల్యే కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.అధికారులు కూడా కాంట్రాక్టర్‌ను సమన్వయ పరుచుకుని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న నిధుల విడుదలకు తన వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అంబటి శ్రీనివాస్, ఐలయ్య పాల్గొన్నారు.

నాలా విస్తరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

సమస్యలు పరిష్కరించాలని వినతి..

దుండిగల్, మార్చి 12 : స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కుత్బుల్లాపూర్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, ప్రజలు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను త్వరితగతిన పరిష్కరించేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. అనంతరం వివిధ శుభాకార్యాలకు హాజరుకావాలంటూ పలువురు నేతలు, ప్రజ లు ఆహ్వాన పత్రికలు ఎమ్మెల్సీకి అందజేశారు.

అభివృద్ధి పనుల పరిశీలన

అల్లాపూర్,మార్చి12: ఫతేనగర్ డివిజన్, శోభనకాలనీలో జరుగుతున్న దోభీఘాట్ నిర్మాణ పనులను మంగళవారం కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... నాణ్యతా ప్రమాణాలు పాటించి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అలాగే రజక సంఘం నాయకులకు ఉన్న సందేహాలను కూడా అధికారుల సహకారంతో నివృత్తి చేశామని, వారు కోరిన విధంగా దోభీఘాట్ చుట్టూ ప్రహరీ నిర్మాణం కూడా పూర్తిచేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి : ఎసీపీ

దుండిగల్,మార్చి12 : అన్ని మతాల పండుగలకు సమ ప్రాధాన్యం ఇస్తూ ప్రతి పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రంజాన్, హోలీ, గుడ్‌ఫ్రైడేల నేపథ్యంలో సోమవారం రాత్రి సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మేడ్చల్ దుండిగల్,సూరారం పోలీస్‌స్టేషన్లలో వివిధ మతాలకు సంబంధించిన పెద్దలతో నిర్వహించిన పీస్‌కమిటీ సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులాలు,మతాలకు అతీతంగా రానున్న పండుగలను సంతోషంగా,ప్రశాంత వాతావరణంలో అందరు కలిసి మెలిసి జరుపుకోవాలని సూచించారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుండిగల్, సూరారం సీఐలు శంకరయ్య, వెంకటేశంతో పాటు ఆయా పోలీస్‌స్టేషన్‌ల ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

శాంతికమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి, చిత్రంలో సీఐ వెంకటేశం

శాస్త్రీయ దృక్పథంతోనే నూతన ఆవిష్కరణలు

జగద్గిరిగుట్ట, మార్చి 12 : చదువులో శాస్త్రీయ విధానాన్ని అలవరచుకుంటే నూతన ఆవిష్కరణలు సాధ్యమవుతాయని ఉస్మానియా మాజీ ప్రొఫెసర్ బీఎన్‌రెడ్డి సూచించారు. మంగళవారం జగద్గిరిగుట్ట మఖ్ధూంనగర్‌లోని నాగార్జునహైస్కూల్ కరస్పాండెంట్ కిషన్‌రావు పర్యవేక్షణలో సైన్స్‌ఫెస్ట్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రతిభకు తగ్గట్టు ప్రోత్సాహం, అవకాశాలు కల్పించాలన్నారు. విద్యార్థులు సైన్స్‌నమూనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జనవిజ్ఞానవేదిక కోశాధికారి రావుల వరప్రసాద్ , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు

దుండిగల్,మార్చి 12 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, ప్రగతి నగర్‌కు చెందిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆర్యవైశ్య సంఘం కల్చరల్ సెక్రటరీ అల్లాడి మహేశ్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని కలిశారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు వారికి సంబంధించిన పలు సమస్యలను శ్రీనివాస్‌రెడ్డికి తెలియజేసి.. వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆర్యవైశ్య సంఘానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నంగునూరు కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు రాజేందర్, జనార్దన్, కోశాధికారి పవన్ కుమార్, సంఘం సభ్యులు వెంకటేశ్, మురళి, రాము, సురేశ్ పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు

చలివేంద్రం ప్రారంభం

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 12 : బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు. కార్యక్రమంలో కార్మిక నేతలు సాంబశివరావు,శ్రీకాంత్, బీఆర్ఎస్ నేతలు మహబూబ్, రాంబాబు నాయుడు, మూర్తి, పద్మ, అనురాధ, కుమారి, స్వరూప పాల్గొన్నారు.

మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యం

సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ , తదితరులు

దుండిగల్,మార్చి 12 : దుందిగల్ మున్సిపాలిటీ పరిధి, డి.పోచంపల్లిలోని 8వ వార్డులో రూ. 60లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను మంగళవారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, స్థానిక కౌన్సిలర్ సాయి యాదవ్‌తో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ముందుకువెళ్తున్నానని తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతో పాటు సకాలంలో పనులను పూర్తిచేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహేందర్ యాదవ్, బౌరంపేట్ పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, దుండిగల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ మల్లేశ్ ముదిరాజ్, కాలనీ ప్రెసిడెంట్ సర్వర్, నాయకులు వసీం, ప్రసాద్, మబ్బు, క్రిష్ణ, మధు, హీరానాయక్, ఇమ్రాన్, కాన్‌సాబ్, ముస్తఫా, కిరణ్, తులసీరెడ్డి, ప్రవీణ్, భీమయ్య, జహంగీర్ పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు చేపట్టండి..

మియాపూర్ , మార్చి 12 : చెరువు పరిసరాల అపరిశుభ్రతతోనే దోమలు వ్యాప్తి చెందుతున్నాయని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. ప్రధానంగా చెరువులో పేరుకుపోతున్న గుర్రపు డెక్కను తొలగించి పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. డివిజన్ పరిధిలోని గుర్నాథం చెరువులో గుర్రపు డెక్క తొలగింపు పనులను ఎంటమాలజీ సిబ్బందితో కలిసి ఆయన మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువుల పరిసరాల్లో నివసించేవారు వ్యర్థాలను చెరువుల్లో వేయవద్దని కోరారు. దోమల వ్యాప్తితో పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటి నివారణకు చర్యలు చేపట్టాలని , గుర్రపు డెక్కను పూర్తి స్థాయిలో తొలగించాలని కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జహంగీర్, మోసిన్, యదుల్ల, గణేశ్ పాల్గొన్నారు.

గుర్రపు డెక్క తొలగింపు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీకాంత్

ఆరంభ టౌన్‌షిప్‌లో చిల్డ్రన్ పార్కు ప్రారంభం

శేరిలింగంపల్లి, మార్చి 12: శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆరంభ టౌన్‌షిప్‌లో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో రూ.15 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్కును స్థానిక కార్పొరేటర్ రాగం రాగేందర్ యాదవ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి కాలంలో పిల్లలకు ఈ పార్కు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వారు ఆడుకోవడానికి, ఉత్సాహంగా, ఆహ్లాదంగా గడిపేందుకు ఈ పార్కు పని కొస్తుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ఈ పార్కును ఉపయోగించుకునేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరంభ టౌన్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీంద్ర రాథోడ్, మధుసూదన్ రెడ్డి, భిక్షపతి, రెహనా బేగం, రాజేశ్, దాసరి సరిత, నాగరాజు, కుటుంబరావు, అరుణ శ్రీ, చోడమణి, హాసిని, రామారావు, నయీముద్దీన్, మునీందర్, తదితరులు పాల్గొన్నారు.

పార్కు ప్రారంభించిన తర్వాత పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

నవద్వీప ఫౌండేషన్ ఆర్థిక సాయం..

కొండాపూర్, మార్చి 12 : దవాఖానల్లో చికిత్స పొందుతున్న నిరుపేదలకు ఉచితంగా ఆహారం అందజేస్తూ తన ఉదారతను చాటుకుంటున్న గిరి ప్రసాద్‌కు హైటెక్‌సిటీలోని మైహోం నవద్వీప ఫౌండేషన్ రూ. 40వేల ఆర్థికసాయం అందజేసింది. ఎల్‌బీనగర్‌కు చెందిన గిరిప్రసాద్ గత కొంతకాలంగా నగరంలోని దవాఖానల్లో చికిత్స పొందుతున్న నిరుపేద, మధ్య తరగతి ప్రజలకు ఉచితంగా ఆహారం అందజేస్తున్నారు. హైటెక్‌సిటీలోని నవద్వీప కార్యాలయంలో ఉచిత ఆహార పంపిణీకి తమ వంతు సహకారంగా నవద్వీప ఫౌండేషన్ అధ్యక్షుడు సామర్ల సత్యనారాయణ , సభ్యులు డాక్టర్ రాంమోహన్ రావు, డాక్టర్ రమణ బాబు, సురేశ్, ఆంజనేయుల చేతుల మీదుగా గిరిప్రసాద్‌కు చెక్‌ను అందజేశారు.

ఆంజనేయ స్వామికి పూజలు

దుండిగల్,మార్చి12 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, 12వ డివిజన్,ఇందిరమ్మ కాలనీ ఫేస్-2లోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయాన్ని మంగళవారం మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక కాలనీ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

అల్లాపూర్,మార్చి12: బాలానగర్ డివిజన్, ఇందిరానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్‌గా నరసంహా రెడ్డి, అధ్యక్షుడిగా గిరి సాగర్, ప్రధాన కార్యదర్శిగా అర్జున్, కోశాధికారిగా రాజు ముదిరాజ్, తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ రవీందర్ పాల్గొని సభ్యులను సన్మానించారు.

పేదల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి భరోసా

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్ , మార్చి 12 : నిరుపేదల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి ఎంతో భరోసాగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఈ పథకం సాయంతో కార్పొరేట్ దవాఖానల్లో ఉచిత వైద్యం పొందిన ఎందరో పేదలు తమ అనారోగ్యాలను నయం చేసుకున్నారన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్, శంషీగూడ ఇందిరా హిల్స్‌కు చెందిన జోగిపేట రవీందర్‌కు అత్యవసర వైద్యసేవల నిమిత్తం సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ. 90 వేల ఆర్థిక సాయం నిధుల మంజూరు పత్రాన్ని మంగళవారం తన నివాసంలో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం సహాయ నిధి.. నిరంతర సేవల ద్వారా పేదలు ,అభాగ్యుల్లో తగిన ధైర్యాన్నిస్తున్నదన్నారు. కార్యక్రమంలో మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, పార్టీ నేతలు శ్రీనివాస్, రవీందర్, భిక్షపతి, కాశీనాథ్, ఇబ్రహీం, రాజు, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయ నిధి మంజూరు పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

కాలనీల అభివృద్ధికి సంపూర్ణ తోడ్పాటు..

మియాపూర్ , మార్చి 12 : కాలనీల సమగ్రాభివృద్ధికి సంపూర్ణ తోడ్పాటును అందిస్తానని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. సంఘాలు సైతం సమష్టిగా కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆస్‌బెస్టాస్ కాలనీకి నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే గాంధీని మంగళవారం ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన సంఘ ప్రతినిధులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాలనీ పురోగతితోపాటు సామాజిక కార్యక్రమాలపరంగా ప్రజలను చైతన్యవంతులను చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, కాలనీ అధ్యక్షుడు నరేశ్, ఉపాధ్యక్షుడు నర్సింహులు, ప్రధాన కార్యదర్శి మహ్మద్ హుస్సేన్, సంయుక్త కార్యదర్శి రఫిక్, కోశాధికారి పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని కలిసిన ఆస్‌బెస్టాస్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు

గుర్తుతెలియని యాచకుడి మృతి

దుండిగల్,మార్చి 12 : గుర్తుతెలియని యాచకుడు మృతిచెందాడు. దుండిగల్ పోలీసుల వివరాల ప్రకారం... దుండిగల్ మున్సిపాలిటీ , డీ.పో చంపల్లిలోని గండి మైసమ్మలోని బావర్చి హోటల్ సమీపంలో గుర్తుతెలియని యాచకుడు మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీమార్చురీకి తరలించారు. మృతుడి వయస్సు 35-40 ఏండ్ల మధ్య ఉంటుందని తెలిపారు

పేకాటశిబిరంపై ఎస్‌ఓటీ పోలీసుల దాడి

దుండిగల్,మార్చి12: ఎవరికి అనుమానం రాకుండా గోదాంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై బాలానగర్ ఎస్ ఓటీ పోలీసులు మంగళవారం సాయంత్రం దాడు లు నిర్వహించి ఆరుగురిని అరెస్టు చేశారు. అనంతరం సూరారం పోలీసులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం...గాజుల రామారం సర్కిల్, సూరారం డివిజన్ పరిధి,విశ్వకర్మకాలనీ పక్కనున్న ఆక్సీజన్ పార్కు సమీపంలోని ఓ గోదాంలో గతకొన్ని రోజులుగా పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న బాలానగర్ ఎస్‌వోటీ పోలీసులు మంగళవారం సాయంత్రం సదరు శిబిరంపై దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను రెడ్‌హ్యాండేడ్‌గా పట్టుకున్నారు. వారి నుండి 6సెల్‌ఫోన్లు, రూ.32వేల నగదును సీజ్ చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

అల్లాపూర్,మార్చి 12 : ఆల్విన్ కాలనీ డివిజన్, రాజీవ్‌గాంధీ నగర్ కాలనీలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో డ్రైనేజీ సమస్యలను ప్రజలు విన్నవించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీలో పాత డ్రైనేజీ వ్యవస్థ పెరిగిన జనాభాకు అనుగుణంగా లేదని, త్వరలో విస్తరణకు చర్యలు చేపడతామన్నారు. అనంతరం కాలనీలో సీసీ రహదారులను నిర్మిస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, భాస్కర్, ఇంతియాజ్, ఖాజా, మహేశ్, వెంకటేశ్ , మహబూబ్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెరగాలి

జగద్గిరిగుట్ట, మార్చి 12 : విద్యార్థుల్లో ప్రయోగపూర్వక అవగాహన, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని కార్పొరేటర్ రావుల శేషగిరి అన్నారు. జగద్గిరిగుట్ట లెనిన్ నగర్ బాపూజీహైస్కూల్ లో మంగళవారం స్టూడెంట్‌లీడ్‌కాన్ఫరెన్స్‌కు ఆయన అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా విద్యార్థులు తాము రూపొందించిన నమూనాలు ప్రదర్శించారు.

దుండిగల్ మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం

దుండిగల్,మార్చి12: దుండిగల్ మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని శంభీపూర్ కృష్ణ అన్నారు. గండిమైసమ్మలోని దుండిగల్ మున్సిపాలిటీ కార్యాలయం సమావేశ మందిరంలో పురపాలక చైర్‌పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి కృష్ణ అధ్యక్షతన మంగళవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిష్ణవేణి కృష్ణ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న పనులపై ఆరా తీశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పెండింగ్ పనులు పూర్తి చేయాలని సంబంధిత అ ధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ పద్మారావు, కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, కౌన్సిలర్లు శంభీపూర్‌కృష్ణ, కుంటి అరుణ, జక్కుల క్రిష్ణ యాదవ్, ఆనంద్ కుమార్, రమాదేవి, రాముగౌడ్, సాయి యాదవ్, మహేందర్ యాదవ్, శివనూరి నవనీత,ఎల్లుగారి సత్యనారాయణ, భరత్ కుమార్, నర్సారెడ్డిగారి శ్రీనివాస్‌రెడ్డి, పీసరి బాలమణి , మౌనిక, వనితా, మాదాస్ వెంకటేశ్, అర్కల అనంతస్వామి ముదిరాజ్ కొర్ర శంకర్‌నాయక్, జోస్ఫిన్, ఆర్‌వో సునంద, మేనేజర్ నరసింహులు, టీపీఓ సంజన, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సర్వసభ్యసమావేశంలో చైర్‌పర్సన్ శంభీపూర్‌క్రిష్ణవేణికృష్ణ, వైస్‌చైర్మన్ పద్మారావు,కమిషనర్ సత్యనారాయణరావు

IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT:: AT HYDERABAD::
O.P.No. 31 of 2024

Between:
P.Chakradhar and another ...Petitioners
AND
The Asst Commissioner PF (Pension) ... Respondents

To All Concern
Take notice that the above named petitioners have filed the above S.OP to grant succession certificate to their father late Mr. P.Surya Prakash Rao to his person and Retirement funds and the matter is posted on 8-4-2024 if any person or persons have objections may approach the above mentioned court with relevant documents either person or through an advocate failing which matter will be decided as per law.

//BY ORDER OF THE COURT//